ABN
ఆంధ్రజ్యోతి

# నృత్య పోటీల్లో డీపీఎస్ విద్యార్థుల ప్రతిభ

ధర్మసాగర్, అక్టోబరు 18: నృత్య పోటీల్లో పెద్దపెండ్యాల ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు ప్రతిభను కనబరిచి ప్రథమస్థానంలో గెలుపొందినట్లు ప్రిన్సిపాల్ మంజు పిళ్లై మంగళవారం తెలిపారు. ఇటీవల నెహ్రూ యువక కేంద్రం యువ ఉత్సవ్, యువ సంవాద్ జిల్లా స్థాయిలో నిర్వ హించిన  జానపద శాస్త్రీయ బృందం నృత్యం పోటీలను అక్టోబరు 15న సీకేఎం, ఆర్ట్స్ సైన్స్ కళాశాలలో నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా వివిధ పాఠశాలల నుంచి 15. బృందాలు పోటీల్లో పాల్గొన్నారు. డీపీఎస్ పాఠశా లకు చెందిన విద్యార్థుల బృందం ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం కైవసం చేసుకున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం అభినందించింది.



నృత్య పోటీల్లో ప్రథమస్థానంలో గెలుపొందిన డీపీఎస్ విద్యార్థులు

Date: 19/10/2022, Edition: Warangal, Page: 8
Source : https://epaper.andhrajyothy.com